క్లుప్తంగా

ధ్యానంపై శిక్షణ

సంగం: స్థానిక రాజరాజేశ్వరీదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి జ్ఞానపీఠం పీఠాధిపతి రాజరాజేశ్వరానంద స్వామి ఆధ్వర్యంలో పీఎస్ఎస్ఎం సంగం శ్రీహయగ్రీవ అగస్త్య పిరమిడ్ ధ్యాన కేంద్రం వారు ఆదివారం ధ్యానంపై శిక్షణ నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా మహాగణపతి యజ్ఞం, అనంతరం ధ్యానం విశిష్టత, అది చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో ధ్యాన కేంద్రం నిర్వాహకురాలు ప్రవల్లిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసీ మొక్కలు పంపిణీ చేశారు.

చీరల పంపిణీ



ఆత్మకూరు: పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌లో పేద మహిళలకు, వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకుడు పి.ఎడ్వర్డ్, జాషువా, డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆత్మకూరు: ఇటీవల మున్సిపల్ పరిధిలో నలుగురు వ్యక్తులు వివిధ కారణాలతో మృతిచెందగా వారి కుటుంబాలకు శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పరమేశ్వరరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. 7వ వార్డులో షేక్ షాదాబీ, షేక్ హుస్సేన్‌బీ, షేక్ మహబూబ్‌బాషా, 23వ వార్డులో షేక్ సాజీదా చనిపోయారు. ఆదివారం ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పరమేశ్వరరెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుడుముల సుధాకర్‌రెడ్డి, రాంపల్లి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాలకు చేయూత

ఉదయగిరి: మండలంలోని కొండాయపాళెం, తిరుమలాపురం పంచాయతీల్లో, ఉదయగిరి పట్టణంలోని పలుచోట్ల వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ఉత్సవ కమిటీలకు మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి శనివారం ఆర్థిక చేయూతనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



ఆత్మకూరురూరల్: మండలంలోని బట్టేపాడు, అప్పారావుపాళెం, వీర్లగుడిపాడులో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పొదలకూరుకు చెందిన ఇందూ జ్ఞానవేదిక ప్రబోధ సేవా సమితి కమిటీ అధ్యక్షుడు పెంచలనరసయ్య, మధు, గాయత్రి, జాహ్నవి, కృష్ణయ్య, భాగ్యమ్మ, పద్మమ్మ, శేషాద్రి పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై డీఎస్పీ ఆరా



సంగం: మండల కేంద్రంలోని సంగం బ్యారేజ్‌ను ఆదివారం ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్, సీఐలు వేమారెడ్డి, గంగాధర్‌రావు పరిశీలించారు. వినాయక నిమజ్జనాల నేపథ్యంలో బ్యారేజ్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను డీఎస్పీ సిబ్బందికి వివరించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన కార్యక్రమం జరిగేలా చూస్తామన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

బాధ్యతగా నిర్వహించండి

ఆత్మకూరు: డివిజన్ పరిధిలోని వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని నిర్వాహకులే బాధ్యతగా నిర్వహించాలని ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్ అన్నారు. సీఐ గంగాధర్, ఎస్సై జిలానీతో కలిసి ఆయన గణపయ్య మండపాల నిర్వాహకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఇచ్చిన షెడ్యూల్ మేరకు నిర్వాహకులు సోమవారం నిమజ్జనోత్సవ ఊరేగింపు చేపట్టాలన్నారు.



ఆత్మకూరు: పంటవీధిలో..



సంగం : ఉట్టి కొడుతూ..



కలిగిరి: కృష్ణారెడ్డిపాలెంలో అన్నదానం

ఊరూవాడా చవితి వేడుక

ఏకదంతాయ వక్రతుండాయ.. గౌరీ తనయా.. నమో నమః అంటూ బొజ్జ గణపయ్యకు ప్రజలు పూజలు చేశారు. కావలి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో శనివారం వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి భారీ గణనాథుని విగ్రహాలను కొలువుదీర్చారు. గృహాల్లో చిన్న ప్రతిమలను పూజించారు. ఉట్టి మహోత్సవాలు కోలాహలంగా జరిగాయి. ఆదివారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం కూడా మండపాల్లో పూజలు చేయనున్నారు. – సాక్షి నెట్‌వర్క్



కావలి: కలుగోళమ్మ పేటలో..



ఆత్మకూరు: నాగేంద్రపురంలో..



ఆత్మకూరు: జేఆర్‌పేట ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో..



కలిగిరి: కృష్ణారెడ్డిపాలెంలో..



కొండాపురం: కొమ్మి బీసీ కాలనీలో..



అల్లూరు కోనేటి సెంటర్‌లో..



సంగం శివాజీ సెంటర్‌లో..



ఉదయగిరిలో..



ఏఎస్‌పేటలో..



దుత్తలూరులో..



జలదంకిలో గట్టుపల్లి సెంటర్లో..



అనంతసాగరం మండలంలో..



చేజర్లలో..



కావలి: ఇందిరమ్మ కాలనీలో..



కావలి: విష్ణాలయం వీధిలో..

ట్రాక్టర్ బోల్తా



గాయపడిన వ్యక్తి



ఘటనా స్థలంలో ట్రాక్టర్

- ముగ్గురికి గాయాలు

మర్రిపాడు: మండల పరిధిలోని పల్లిపాడు క్రాస్ రోడ్డు సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. శనివారం వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు నుంచి కంచెకు వినియోగించే రాళ్లలోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. వాహనంలో ఐదుగురుండగా ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

చేజర్లలో..

చేజర్ల: ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మండల కేంద్రమైన చేజర్లలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గణేశ్ నిమజ్జన కార్యక్రమం కోసం కర్రలు తీసుకురావడానికి ట్రాక్టర్ బోడిపాడు మార్గంలో వెళ్తుండగా చేజర్ల శివాలయం సమీపంలో అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తా పడింది. వాహనంలో ఉన్న ముగ్గురు యువకులు పక్కనే కాలువలో దూకేశారు.

కోలాహలంగా ఎడ్ల బండలాగుడు పోటీలు



బండ లాగుతున్న ఎడ్లు



ప్రథమ బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

- విజేతగా కోవూరు మండల ఎడ్లు

జలదంకి: మండల కేంద్రమైన జలదంకిలోని జానకి రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద వినాయక ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లాస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించారు. గమళ్ల పాళెం రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో 10 జతల ఎడ్లు పాల్గొన్నాయి. కోవూరు మండలం పడుగుపాడుకు చెందిన హేమంత్‌రెడ్డి ఎడ్లు 20 నిమిషాల వ్యవధిలో 4,882 అడుగుల దూరం బండ లాగి ప్రథమ స్థానంలో నిలిచి రూ.20 వేలు కైవసం చేసుకున్నాయి. బుచ్చి మండలం జొన్నవాడకు చెందిన అంకయ్య ఎడ్లు 4,862 అడుగుల దూరం లాగి ద్వితీయ స్థానంలో నిలిచి రూ.15 వేలు దక్కించుకున్నాయి. బుచ్చి మండలం దామరమడుగుకు చెందిన దువ్వూరు శైలజారెడ్డి ఎడ్లు, అల్లూరు మండలం కృష్ణతేజారెడ్డి ఎడ్లు 4,500 అడుగుల దూరం లాగి మూడు, నాలుగు స్థానాలను గెలుచుకుని రూ.10 వేలు, రూ.7 వేలు దక్కించుకున్నాయి. కావలి మండలం చౌదరిపాళేనికి చెందిన గోవిందరెడ్డి ఎడ్లు 4,382 అడుగుల దూరం లాగి ఐదో స్థానంలో వచ్చి రూ.5 వేలు సాధించాయి. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఎడ్లకు ప్రోత్సాహక బహుమతిగా రూ.2 వేలు అందించారు. మొదటి బహుమతిని దండా బ్రదర్స్, రెండో బహుమతిని పులుగుంట మహేంద్రరెడ్డి, మూడో బహుమతిని పులుగుంట మహదేవరెడ్డి, నాలుగో బహుమతిని శివాలయం కమిటీ సభ్యులు, ఐదో బహుమతిని వాకా మాధవరెడ్డిలు సమకూర్చారు. అన్నదానం చేశారు. ఎస్సై లతీఫున్నీసా ఆదేశాల మేరకు ఏఎస్సై హరిబాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మంత్రి ఇలాకాలో మట్టి మాఫియా

తెలుగుదేశం, జనసేన, బీజేపీ అధికారంలోకి రావడమే తరువాయి. అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రధానంగా టీడీపీ నాయకుల ఆగడాలకు అంతులేకుండా పోయింది. పైగా ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి రాష్ట్ర మంత్రిగా ఉండడంతో తెలుగు తమ్ముళ్లు ఆడిందే ఆటగా ఉంది. ఇసుక, మట్టిని అక్రమంగా తరలిస్తూ సంపాదించుకుంటున్నారు. అధికారులు ఏమి చేయలేకపోతున్నారు.

- తెలుగు తమ్ముళ్ల దందా
- నిబంధనలు పట్టించుకోని వైనం
- ఇటుక బట్టీలకు అమ్మేస్తున్నారు
- రూ.లక్షలు దోచుకుంటున్న వైనం



నెల్లూరుపాళెం వద్ద గుట్టగా పోసిన మట్టి



ఇటీవల మట్టిని తవ్వి టిప్పర్‌లో లోడ్ చేస్తూ..

ఆత్మకూరు: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తెలుగు తమ్ముళ్లు ప్రకృతి వనరులను కొల్లగొడుతూ రూ.లక్షలు దోచుకుంటున్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మేజర్ చెరువులో మూడు రోజులుగా రాత్రి సమయాల్లో చెరువులో మట్టిని తవ్వి నెల్లూరు – ముంబై రహదారి పక్కనున్న ఇటుక బట్టీకి ట్రాక్టర్లలో అటవీ మార్గం ద్వారా తరలించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నియోజకవర్గంలోనే మట్టి, ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్ల కారణంగా అధికారులు పట్టించుకోకపోవడం టీడీపీ వారికి సువర్ణావకాశంగా మారింది. చెరువుల్లో మట్టిని తవ్వడం తీవ్రమైన నేరమని కోర్టులు ప్రకటించినా బేఖాతరు చేస్తున్నారు. జేసీబీలతో లోతుగా గుంతలు తవ్వి చెరువుల్లో మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.

మళ్లీ కూడా..

20 రోజుల క్రితం పట్టణానికి చెందిన ఓ టీడీపీ నాయకుడు చెరువులో భారీ యంత్రాన్ని ఏర్పాటు చేసి టిప్పర్ల ద్వారా మట్టిని చేజర్ల మండలంలోని ఇటుక బట్టీలకు తరలించిన విషయం వెలుగు చేసింది. దానిపై అధికారులకు సమాచారం ఉన్నా కేసులు నమోదు చేయకపోవడం గమనార్హం. పోలీసులకు, సంబంధిత ఇరిగేషన్, మైనింగ్ అధికారులకు భారీ మొత్తంలో నగదు ముట్టజెప్పినట్లు, తెలుగుదేశంలోనే మరో వర్గం నాయకులు చెబుతున్నారు. అదే క్రమంలో చేజర్ల, అనంతసాగరం, ఆత్మకూరు మండలాల్లోని గ్రామాల్లో పెన్నానది తీరంలో, బొగ్గేరు ప్రాంతంలో ఇసుకను తవ్వి ఆయా గ్రామ శివార్లలో డంప్ చేసి టిప్పర్ల ద్వారా దూర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఓ వైపు ప్రజలు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా మైనింగ్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో తెలుగు తమ్ముళ్ల మట్టి, ఇసుక దందా మూడు పువ్వులు, ఆరు కాయల్లా సాగుతోంది.

అనుమతి లేకపోయినా..

ఆత్మకూరు చెరువు నుంచి మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతుల్లేవు. అయితే పది రోజుల వ్యవధిలో మట్టిని ఇటుక బట్టీలకు తరలించేందుకు టీడీపీ నాయకులు ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. నెల్లూరుపాళేనికి చెందిన మాజీ కౌన్సిలర్, టీడీపీ నాయకురాలు, ఇటుక బట్టీలు లీజుకు తీసుకున్న ఇద్దరు వ్యక్తుల ఆధ్వర్యంలో మట్టి అక్రమ రవాణా సాగుతోంది. రెండు రోజులు వర్షం కురవడంతో తక్కువ సంఖ్యలో తరలించారు. ఈ దందాను మళ్లీ పూర్తిస్థాయిలో చేసే అవకాశముంది. జిల్లా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.